రాగం : ప్రతిమధ్యమావతి

తాళం : ఖండచాపు (క), ఝప్‌తాల్ (హిం)

రచన : కీ॥శే॥ డా॥ దాశరథి

సంగీతం : చిత్తరంజన్

గానం : శ్రీమతి శాంత

# 14. అలనీల గగనాన తెలిమబ్బు చూడు

ప॥ అలనీల గగనాన తెలిమబ్బు చూడు
అందాల హంసలా ఆడేను నేడు ॥అల॥

చ॥1 ఏ రాచమహలుకు ఏగదలిచేనో
ఏ తోటలో తాను వాలదలిచేనో
ఏ యింతికో దమయంతికో
ఏ నలుని హృదయాన్ని అందించునో ॥అల॥

చ॥2 ఏ రాణి ఎగరేసె యీ గాలిపటము
ఏ రాజు ఒడిలోన చేరదలిచేనో
కనరాని భావాలు వినరాని రాగాలు
తనలోన దాచుకుని తరలిపోయేనో
పరమాత్ముడంపిన యీ పావురాయి ॥అల॥

చ॥3 ధరణిపై శాంతినే కురిపించునేమో
కలహాలు విడచి ప్రళయాలు గడచి
భూమాత చిరునవ్వు చిందించునో ॥అల॥